లక్ష్యాలను అధిగమించాలి

మాట్లాడుతున్న జాన్ ఆనంద్

టేకులపల్లి, సెప్టెంబర్ 29: సింగరేణి కేవోసీలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా లక్ష్యాలను అధిగమించాలని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. ఆయన ఆదివారం కేవోసీ పీవో కార్యాలయంలో ఇల్లెందు ఏరియా అధికారులతో సమావేశమయ్యారున. ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై సమీక్షించారు. వివరాలు తెలుసుకుని సలహాలు-సూచనలు ఇచ్చారు. బొగ్గు రవాణా లారీలు, బొగ్గు వినియోగదారుల యాజమాన్యాలతో చర్చలు జరిపారు. రవాణాను పెంచాలని కోరారు. ఏజీఎం(ఈఈ) గిరిధర్‌రావు, డీజీఎం (పర్సనల్) జిఎం మోహన్‌రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్‌రావు, మేనేజర్ సౌరబ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

బంజారా స్కూల్‌ను సందర్శించిన జీఎం

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 29: మండలంలోని గార్లలో బంజారా సేవాసమితి స్కూల్‌ను సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ఆదివారం సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. రెండు తరగతి గదులు నిర్మించాలని స్కూల్ యాజమాన్యం ఇటీవల జీఎంను కోరింది. దీనికి ఆయన స్పందించి నిధులు మంజూరు చేశారు. అదనపు తరగతి గదుల నిర్మాణంపై పాఠశాల యాజమాన్యంతో చర్చించారు. డీజీఎం (పర్సనల్) జీవీ మోహన్‌రావు, సివిల్ ఇంజినీర్ వెంకటేశం పాల్గొన్నారు.

రాత పరీక్ష ప్రశాంతం

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న సామ్యూల్ సుధాకర్

కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 29: సింగరేణిలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఫోర్ మెన్ ట్రైనీ (ఎలక్ట్రీషియన్), టీఅండ్‌ఎస్ గ్రేడ్-సీ పోస్టుల భర్తీకి అంతర్గత అభ్యర్థులకు ఆదివారం రాత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మొత్తం 25 పోస్టులకుగాను 170 మందికి హాల్ టికెట్లు జారీ చేయగా 161 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాన్ని జీఎం (పర్సనల్) సామ్యూల్ సుధాకర్, జీఎం (విజిలెన్స్) ప్రసాదరావు పరిశీలించారు. డీజీఎం (పర్సనల్) వేణుగోపాలరావు, విజిలెన్స్ ఆఫీసర్ రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ప్రకాశ రావు, డీవైపీఎంలు నాగేశ్వరరావు, సంతోష్‌కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థినుల క్రీడాపోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న ఏటీడీవో చంద్రమోహన్

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 29: మండలంలోని కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్లో భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని గిరిజన పాఠశాలల విద్యార్థినుల క్రీడా పోటీలకు ఎంపికలు ఆదివారం జరిగాయి. డివిజన్‌లోని నాలుగు పాఠశాలల నుంచి 130 మంది విద్యార్థినులు హాజరయ్యారు. ఏటీడీవో చంద్రమోహన్ ప్రారంభించారు. ఈ ఎంపిక పోటీలు రెండు రోజులపాటు జరుగుతాయి. ఆదివారం రన్నింగ్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, చెస్, క్యారమ్స్, అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. ప్రతిభ చూపిన 102 మంది బాలికలను నిర్వాహకులు ఎంపిక చేశారు. సోమవారం బాలుర ఎంపిక పోటీలు జరుగుతాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం రామారావు, క్రీడా ఉపాధ్యాయులు కొమరం వెంకటనారాయణ, బాల సుబ్రమణ్యం, నర్సయ్య, రమేష్, గోపాల్, రాంబాబు, రవి, సావిత్రి, నాగమణి, కోచ్‌లు ప్రసాద్, వాసు, సంజిత్ మండల్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 29: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2000-2003 డిగ్రీ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆటపాటలతో, కబుర్లతో సందడి చేశారు. నాయకులు దిండిగాల రాజేందర్, పులిగండ్ల మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలు

సారపాక, సెప్టెంబర్ 29: సారపాకకు చెందిన శ్రీగాయత్రీ జ్యోతిష్య కేంద్రం ఆధ్వర్యంలో సామాజిక మాధ్యమం వేదికగా సనాతన ధర్మం, పురాణాలకు సంబంధించిన అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. క్విజ్‌లో 150 మంది పాల్గొనగా ప్రథమ బహుమతి రేపాక అనూష, ద్వితీయ ముత్తవరపు రాజశేఖర్ సాధించారు. విజేతలకు ఆదివారం శ్రీగాయత్రీ జ్యోతిష్య కేంద్రం నిర్వాహకులు దేవులపల్లి సాయికిరణ్ శర్మ తన కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పరశురాం పరివార్ హిందూ సంస్థ సభ్యులు కల్యాణ్, హనుమంతు పాల్గొన్నారు.

'సాహితి'లో ఫ్రెషర్స్ డే

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 29: విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలని రావూస్ హాస్పిటల్ డాక్టర్లు రవికుమార్, కల్పన అన్నారు. పట్టణంలోని సాహితి జూనియర్ కళాశాలలో ఆదివారం ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. కళాశాల డైరెక్టర్లు ఎంసి.నాగిరెడ్డి, మాదినేని శ్రీనివాస్, సుధాకర్, ప్రిన్సిపాల్ గుజ్జర్లపూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'పదవుల్లో లంబాడీలకు ప్రాధాన్యమివ్వాలి'

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 29: జిల్లాలోని నామినేటెడ్ పదవుల కేటాయింపులో లంబాడీలకు ప్రాధాన్యమివ్వాలని లంబాడీ ప్రజాసంఘాల ఐక్య వేదిక కోరింది. కొత్తగూడెంలోని పీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ట్రైబల్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజేష్ నాయక్, రమేష్ నాయక్, బానోత్ లాల్‌సింగ్, ధరావత్ సురేష్ నాయక్, శివా నాయక్, లావుడ్యా ప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్యవర్గానికి సన్మానం

పాల్వంచ, సెప్టెంబర్ 29: పాల్వంచ ఆర్యవైశ్య మహాసభ మండల నూతన కార్యవర్గాన్ని బాధ్యులు ఆదివారం సన్మానించారు. ఇల్లెందులో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చలువాది ప్రకాష్, సెక్రటరీ బచ్చు శ్రీనివాస్, ట్రెజరర్ గూడెపు శ్రీనివాస్ సన్మానం అందుకున్నారు. బాధ్యులు దోసపాటి వెంకటేశ్వరరావు, పెండ్యాల విజయభాస్కర్, దారా యుగంధర్, ఎలుగూరి నగేష్, పొద్దుటూరు నాగేశ్వరరావు, ఆరవెల్లి రాధాకృష్ణ, అనుబాబు పాల్గొన్నారు.

నివాళి అర్పించిన కూనంనేని

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 29: ప్రజానాయకుడిగా పేరొందిన రామలక్ష్మణులు సంస్మరణ సభ ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగింది. చిత్రపటానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. సీపీఐ నాయకులు సాబీర్ పాషా, సలిగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, MARILA VALAPPIL SUBRAMANYAM CHANGED MY NAME AS MARILA VALAPPIL SUBRAMANYAN S/o. Krishnna, R/o. H.NO.9-1-99/2/A/1, ODDUGUDEM, PALONCHA- 507115, BK DIST. TG
KMM

★I, TIRUKOTA SURYANARAYANA (OLD NAME) R/O. Q.NO.MA-5, 3INCLINE BUNGALOWS AREA CHUNCHUPALLI MANDAL, RUDRAMPUR, BHADRADRI KOTHAGUDEM DIST, TELANGANA CHANGED MY NAME AS TIRUKOTI SURYANARAYANA (NEW NAME) S/o. TIRUKOTI VENKANNA
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

గుండాల: మాట్లాడుతున్న ఆవునూరి మధు, ములకలపల్లి: మాట్లాడుతున్న ముదిగొండ రాంబాబు

గుండాల, సెప్టెబర్ 29: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చి ఆరు గ్యారంటీ హామీలు అమలు చేయడంలో విఫలమైందని సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి మధు అన్నారు. ఆదివారం గుండాలలో గుండాల, ఆళ్లపల్లి అధ్యక్షులు పూనెం రంగయ్య, అరెం నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత లేదన్నారు. రైతులకు రుణమాఫీ కాక అనేక రైతులు ఇబ్బందులకు గురిఅవుతున్నారని, బ్యాంకులు, ప్రభుత్వం కలిసి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. సమావేశంలో నాయకులు గౌని నాగేశ్వర రావు, తుపాకుల నాగేశ్వరరావు, ముక్తి సత్యం, కోరం సీతరాములు, బట్టు ప్రసాద్, పర్కిక రవి పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్

చంద్రుగొండ, సెప్టెంబర్ 29: ఎన్నికల హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ విస్మరిస్తుందని సీపీఎం జిల్లా నాయకుడు లిక్కి బాలరాజు ఆరోపించాడు. ఆదివారం చంద్రుగొండలో సీపీఎం గ్రామశాఖ సభల ఆయన మాట్లాడారు. చంద్రుగొండ గ్రామశాఖ కార్యదర్శిగా రాయిరాజాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ....భేషరతుగా రైతులకు రుణమాఫీ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఐలూరి రామిరెడ్డి, పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రామడుగు వెంకటాచారి, గుగులోత్ శోభన్‌బాబు, పాల్గొన్నారు.

రైతు భరోసాను రైతుల ఖాతాల్లో జమ చేయాలి

ములకలపల్లి, సెప్టెంబర్ 29: రైతు భరోసా నిధులను వానకాలం పంట కోసం వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ములకలపల్లిలో జరిగిన సీపీఎం సభల్లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తయిన ప్రజలకు చేరువకాలేకపోయిందన్నారు. ఆరు గ్యారంటీలకు వారంటీ లేకుండా పోయిందని ఎద్దేవా చేశాడు. కార్యక్రమంలో నాయకులు పొడియం వెంకటేశ్వర్లు, గౌరి నాగేశ్వరరావు, మాలోత్ రావూజా, వూకంటి రావికుమార్, కుంజా భాస్కర్, సోయం కృష్ణ, పొడియం రామ్మూర్తి పాల్గొన్నారు.

మజీద్ అధ్యక్షుడిగా వలీపాషా

అశ్వారావుపేట, సెప్టెంబర్ 29: పట్టణంలోని మజీద్ కమిటీ అధ్యక్షుడిగా (సదర్) షేక్ వలీపాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక మజీద్‌లో జరిగిన సమావేశం అనంతరం ముస్లిం పెద్దలు కమిటీ ఎన్నిక నిర్వహించారు. కార్యదర్శులుగా ఎండీ నజీర్, ఎస్‌కే సర్ధార్, సహాయ కార్యదర్శులుగా ఎస్‌కే యాకూబ్, రహమత్, కోశాధికారిగా ఎస్‌కే జాన్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో 15 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సదర్‌గా వలీ పాషా రెండేళ్ల పాటు పదవిలో ఉంటారు.

మాలమహానాడు కమిటీ ఏర్పాటు

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 29: మాలమహానాడు కొత్తగూడెం పట్టణ కమిటీని రాష్ట్ర సెక్రటరీ జనరల్ తాళ్లపల్లి రవి, నాయకుడు మధుసూధన్‌రావు ఆదివారం ప్రకటించారు. అధ్యక్షుడిగా శనగ ప్రభాకర్, సలహాదారులుగా డబ్బటి గురుమూర్తి, ఆర్ల మల్లేష్, ఉపాధ్యక్షులుగా పోచంపల్లి సురేష్, గాదం రాజేందర్, తుమ్మల్ల సాయిబాబు, బురికి రాజు, సత్తమ్మ, ప్రధాన కార్యదర్శిగా తాళ్ల నాగేష్, సంయుక్త కార్యదర్శులుగా మొయ్య సూరిబాబు, శెట్టి కమలాకర్, ఎండసాయి, కొరిమి సురేష్, బోనాల తమ్మారావు, మరికొందరు ముఖ్య ప్రచార కార్యదర్శులుగా, కార్యవర్గ సభ్యులుగా నియమితుయ్యారు.

ఎర్ర జెండా.. మది నిండా..

ఇల్లెందు రూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం అర్బన్: మాట్లాడుతున్న ఏజే రమేశ్

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 29: ''భవిష్యత్తు అంతా కమ్యూనిస్టులదే. మతోన్మాదుల నుంచి, దోపిడీ శక్తుల నుంచి దేశాన్ని కాపాడేది కమ్యూనిస్టులే. అందరికీ అండగా నిలిచేది, అందరూ తమ మది నిండా నిలుపుకునేది ఎర్ర జెండానే'' అని, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇల్లెందులోని అయితా వారి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సీపీఐ సభ జరిగింది. ఇతర పార్టీల నుంచి ఇద్దరు కౌన్సిలర్లు, 150 మంది ఇతరులు ఆదివారం సీపీఐలో చేరారు. వారికి కూనంనేని ఎర్ర కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజల పక్షాన సీపీఐ ఎప్పుడూ పోరాడుతూనే ఉందని అన్నారు. ప్రజావ్యతిరేక పాలనపై సమరశీల పోరాటాలు సాగిస్తున్నది కమ్యూనిస్టు లేనని అన్నారు. ఇల్లెందుకు వస్తున్న ఎమ్మెల్యే కూనంనేనిని సుభాష్‌నగర్‌లో బీబీఆర్ఎస్ రైస్ మిల్లు యజమాని జుగల్‌కిశోర్ ఖండేల్‌వాల్ సత్కరించారు.

కొత్తగూడెం అర్బన్‌లో..

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 29: ''ఎర్ర జెండాతోనే ప్రజలందరి సమస్యలు పరిష్కారమవుతాయి. కమ్యూనిజమే దేశానికి ప్రత్యామ్నాయం'' అని, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేష్ అన్నారు. కొత్తగూడెం హనుమాన్ బస్తీలో ఆదివారం సీపీఎం సభలో ఆయన మాట్లాడారు. పార్టీ శాఖ కార్యదర్శి ఎన్ఎస్.రాజు అధ్యక్షతన జరిగిన ఈ సభలో తొలుత జెండాను భూక్యా బాబు ఆవిష్కరించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏజే రమేష్ మాట్లాడుతూ.. దేశానికి తలనొప్పిగా మారిన మతోన్మాద సమస్యలకు పరిష్కారం, అసమానతలు లేని, దోపిడీ రహిత సమాజ స్థాపన.. ఎర్ర జెండాతోనే సాధ్యమవుతుందని అన్నారు. నాయకులు లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, సూరజ్, ఐలయ్య, వెంకటేశ్వరరావు, గుగులోత్ సక్రాం, రాజ్‌కుమార్, వాణి, గిరి, రాంచరణ్ పాల్గొన్నారు.

పుస్తక సమీక్షలో జాతీయ స్థాయి బహుమతి

బహుమతి అందుకుంటున్న సాత్విక్

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 29: ఉరిమళ్ల ఫౌండేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన పుస్తక సమీక్ష పోటీల్లో పట్టణంలోని సూర్యా స్కూల్‌కు చెందిన విద్యార్థి జాతీయ స్థాయి బహుమతిని అందుకున్నాడు. ప్రముక కవి డాక్టర్ సిద్దాంతపు ప్రభాకరాచార్యులు కుమారుడు సాత్విక్ పదోతరగతి చదువుతున్నారు. ఖమ్మంలోని మంచికంటి భవన్‌లో ఫౌండేషన్ అధ్యక్షురాలు ఉరిమళ్ళ సునంద అధ్యక్షతన జరిగిన సభలో ఆమె సాత్విక్‌కు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో కవులు మువ్వా శ్రీనివాస్, పొత్తూరి సుబ్బారావు, భోగోజు ఉపేందర్, నామ పురుషోత్తం, దాస రోజు శ్రీనివాస్, రాజమల్లు ఉపేందర్ పాల్గొన్నారు. సాత్విక్‌ను పాఠశాల కరస్పాండెంట్ రాంబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

జోనల్ క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, సెప్టెంబరు 29: విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో రాణించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని పార్కలగండి ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ పరిధిలో నిర్వహిస్తున్న జోనల్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని, క్రీడల్లో కూడా తమ సత్తాను చాటాలన్నారు. జోనల్ స్థాయిలో రాణించి జిల్లా స్థాయి క్రీడల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. తొలుత ఆయన క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, సెప్టెంబర్ 29: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చకులు అర్చన జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

నేడు గిరిజన దర్బార్

భద్రాచలం, సెప్టెంబర్ 29: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

నేడు ఐడీవోసీలో 'ప్రజావాణి'

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 29: ఐడీవోసీలో సోమవారం ఉదయం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వవచ్చని పేర్కొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 29 (నమస్తే తెలంగాణ): స్వచ్ఛతాహీ సేవా 2024లో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు ముగ్గుల పోటీలను ఐడీవోసీ ఆవరణలో సోమవారం నిర్వహించనున్నట్లు డీఆర్‌డీవో విద్యాచందన ఒక ప్రకటనలో తెలిపారు. రూరల్, మెప్మా, ఐసీడీఎస్, ఐడీవోసీ వారికి ఈ పోటీలు ఉంటాయన్నారు. ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. స్వచ్ఛతే సేవ, స్వచ్ఛదనం-పచ్చదనం (అమ్మ పేరు మీద మొక్క), తడి-పొడి చెత్త వేరు చేసే విధానం, ఎరువు తయారీ, ప్లాస్టిక్ నిర్మూలన, మరుగుదొడ్డి నిర్మాణం-వాడకం అంశాలు ఇతివృత్తంగా ముగ్గులు వేయాలని వివరించారు. విజేతలకు బహుమతులను కలెక్టర్ బహూకరిస్తారని పేర్కొన్నారు. రంగులను ఎవరివి వారే తెచ్చుకోవాలని తెలిపారు.

రైతులందరికీ రుణమాఫీ జరగాలి

మాట్లాడుతున్న మండె వీరహన్మంతరావు

చుంచుపల్లి, సెప్టెంబర్ 29: సొసైటీలో రుణం తీసుకున్న రైతు లందరికీ రుణ మాఫీ జరగాలని కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు అన్నారు. ఆయన ఆదివారం సొసైటీ సమావేశంలో మాట్లాడారు. అప్పు తీసుకున్న 1,113 మంది రైతులకు మూడు విడతల కింద రూ.4,05,38,117లను వారి ఖాతాలకు జమ చేసినట్లు చెప్పారు. ఉపాధ్యక్షుడు కూచిపూడి జగన్, డైరెక్టర్లు బండి అమృతరావు, గుగులోత్ చందర్, కర్నాటకపు రాంచందర్‌రావు, తీట్ల విజయకుమారి, పోటు వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, కంటెం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు, స్థలాలు ఇవ్వాలి

మాట్లాడుతున్న శ్రీనివాస్

టేకులపల్లి, సెప్టెంబర్ 29: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కోయగూడెం గ్రామంలో ఆదివారం పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గానికి మూడువేల ఇండ్లు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. ఇంటి స్థలం లేని అర్హులైన నిరుపేదలకు కాలనీ ఇండ్లు ఇవ్వాలన్నారు. మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, నాయకులు కడుదుల వీరన్న, కుంజ రామస్వామి, పూనెం చంద్రశేఖర్, చీమల నర్సింహారావు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఈవోల కమిటీ ఎన్నిక

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 29: జిల్లాకు చెందిన వ్యవసాయ విస్తరణాధికారు(ఏఈవో)ల సంఘం నూతన కమిటీని మండలంలోని లోతువాగు రైతు వేదికలో ఆదివారం జరిగిన సమావేశం ఎన్నుకుంది. గౌరవాధ్యక్షుడిగా లక్ష్మణ్‌రావు, అధ్యక్షుడిగా నరసింహారావు ఎన్నికయ్యారు.

టేకులపల్లిలో మహిళా ఓటర్లే అధికం

టేకులపల్లి, సెప్టెంబర్ 29: మండలంలోని మొత్తం పంచాయతీ ఓటర్లలో మహిళలే అధికంగా ఉన్నారు. మొత్తం 36 పంచాయతీల్లోని 312 వార్డుల్లో 41,068 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 20,298 మంది, మహిళలు 20,770 మంది ఉన్నారు. పురుషుల కంటే 472 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.

వడ్డెర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 29: అశ్వారావుపేట గ్రామ వడ్డెర సంఘం కమిటీ ఎన్నిక ఆదివారం పట్టణంలోని వడ్డెర బజార్‌లో ముత్యాలమ్మ ఆలయం వద్ద మండల అధ్యక్షుడు డేరంగుల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. గ్రామ అధ్యక్షుడిగా ఎనుముల వెంకటేశ్వరావు, కమిటీ సభ్యులుగా చంద్రగిరి రాములు, ఆకుల నాగముత్యం, వల్లెపు శ్రీను, తమ్మిశెట్టి రాంబాబు, గండికోట రాంబాబు, డేరంగుల రామ సత్యనారాయణ ఎన్నికయ్యారు.

ఏసీలను ప్రారంభించాలి

రామవరం, సెప్టెంబర్ 29: కార్మికుల సౌకర్యార్థం గౌతంపూర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఏసీలను వెంటనే ప్రారంభించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ కోరారు. వీటిని ఆయన ఆదివారం పరిశీలించారు. తాము గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు వీటిని మంజూరు చేయించామన్నారు. కార్మిక సమస్యలను ప్రస్తుత గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. నాయకులు కాగితపు విజయకుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ కోర్టు ప్రారంభం

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 29: జేకే కాలనీలోని సింగరేణి స్కూల్ గ్రౌండ్‌లో పునర్నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ఆదివారం ప్రారంభించారు. అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, జీవీ మోహన్‌రావు, రవికుమార్, శివప్రసాద్, నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు దగ్ధం

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 29: మండలంలోని ఒడ్డుగూడెం పంచాయతీ నెహ్రూనగర్ గ్రామంలో ధరావత్ లచ్చుకు చెందిన ఇల్లు ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. బట్టలు, రూ.20వేలు, నిత్యావసర సరుకులు కాలిపోయాయి. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబం వేడుకుంటున్నది.

వెంకప్పకు 'మెచ్చా' నివాళి

వెంకప్ప మృతదేహానికి నివాళి అర్పిస్తున్న మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట రూరల్, సెప్టెంబర్ 29: మండలంలోని జగ్గారం మాజీ సర్పంచ్ ఊకే వెంకటేశ్వరరావును తండ్రి వెంకప్ప ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు వున్నారు.

20 కిలోల గంజాయి పట్టివేత

గంజాయి, నిందితులతో ఎక్సైజ్ అధికారులు

భద్రాచలం, సెప్టెంబరు 29: ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి ఆధ్వర్యంలో భద్రాచలం స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించారు. కారులో తరలిస్తున్న 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులు, కారు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో ఎక్